# حصن المسلم من الأمراض والأوبئة

## హిస్నుల్ ముస్లిం (విశ్వాసి యొక్క సురక్షిత కోట)

కష్టాలు మరియు వ్యాధుల నుండి రక్షించుకునే సురక్షిత కోట

**بلغة التلغو**




إعداد

**جمعية الدعوة والإرشاد وتوعية الجاليات بالربوة**

# حصن المسلم

## من الامراض والأوبئة

## تلغو

## హిస్నుల్ ముస్లిం (విశ్వాసి యొక్క సురక్షిత కోట)

## కష్టాలు మరియు వ్యాధుల నుండి రక్షించుకునే సురక్షిత కోట

1. “ఏ దాసుడైతే ప్రతి ఉదయం మరియు ఆ రాత్రి యొక్క సాయంత్రము మూడు సార్లు “బిస్మిల్లాహి లా యజుర్రు షై అన్ ఫిల్ ఆర్ జి వలా ఫి స్సమాయి వ హువ స్సమీ ఉల్ అలీం” చదువుతాడో అతనికి ఏదీ హాని కలిగించజాలదు”.

بِسْمِ اللهِ الَّذِي لاَ يَضُرُّ مَعَ اسْمِهِ شَيْءٌ فِي الأَرْضِ وَلاَ فِي السَّمَاءِ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ

“అల్లాహ్ యొక్క పేరుతో భూమీ మరియు ఆకాశంలోని ఏ వస్తువూ కూడా నష్టం కలిగించజాలదు, మరియు ఆయన బాగా వినేవాడు మరియు అన్నీ తెలిసినవాడు”.

(సహీహ్ ఇబ్న్ మాజా-3134)

మరో ఉల్లేఖనంలో ఈ విధంగా ఉంది : ఎవరైతే దీనిని సాయంత్రం మూడు సారు చదువుతాడో అతడు ఉదయం వరకూ ఆకస్మిక విపత్తు ఎదుర్కోడు, ఎవరైతే దీనిని ఉదయం మూడు సార్లు చదువుతాడో సాయంత్రం వరకూ అతడు ఆకస్మిక విపత్తు ఎదుర్కోడు. (సహీ అబూ దావూద్- 5088)

2. మహనీయ ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఇలా ఉపదేశించారు :

నువ్వు 'ఖుల్ హువాల్లాహు అహద్' మరియు 'ముఅవ్విజతైన్' (సూరా ఫలఖ్ మరియు సూరా నాస్) ప్రతి సాయంత్రం మరియు ప్రతి ఉదయం మూడు సార్లు చదివితే ఏ కీడునుండైనా కాపాడుకోవడానికి ఇది నీకు సరిపోతుంది".

(సహీ అల్ జామే – 4406)

3. ఇంటి నుండి బయలుదేరినపుడు ఎవరైతే మూడు సార్లు

بِسْمِ اللَّهِ توكَّلْتُ عَلَى اللَّهِ، وَلا حوْلَ وَلا قُوة إلاَّ بِاللَّهِ، يقالُ له هُديت وَكُفِيت ووُقِيتَ، وتنحَّى عَنْهُ الشَّيْطَانُ

"బిస్మిల్లాహి తవక్కల్'తు అలల్లాహి లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహి"

చదువుతాడో అతనినుండి షైతాను దూరంగా ఉంటాడు



“అల్లాహ్ పేరుతో (నేను బయలు దేరుతున్నాను), నేను అల్లాహ్ పైనే నా నమ్మకమంతా ఉంచాను, నిరోధించే శక్తి మరియు నిజమైన బలం అనేది కేవలం అల్లాహ్'కు మాత్రమే ఉంది”.

(అల్ జామే అల్ సహీహ్ – 6419)

4. ఖౌలా బింతె హకీం వారి ఉల్లేఖనం : ప్రవక్త (స) వారు ఇలా సెలవిచ్చారు : “ఒక ప్రదేశంలో బసచేసేటపుడు

أَعُوذُ بِكَلِمَاتِ اللَّهِ التَّامَّاتِ مِنْ شَرِّ مَا خَلَقَ

“అఊజు బికలిమాతిల్లాహి త్తామ్మాతి మిన్ షర్రి మా ఖలఖ్” చదివితే అతను మరలా అక్కడనుండి ప్రయాణం కట్టేవరకూ ఏదీ అతనికి నష్టం కలిగించజాలదు”.

అల్లాహ్ యొక్క పరిపూర్ణ వచనాల ద్వారా ఆయన సృష్టించిన వాటి కీడు నుండి నేను ఆయన శరణు వేడుకుంటున్నాను.

(సహీహ్ ముస్లిం 2708)

5. వ్యాధి లేదా ఇతర ఏదైనా విపత్తులో చిక్కుకున్న వ్యక్తిని చూసినప్పుడు ఈ వేడుకోలును చేయాలని ప్రవక్త (స)  వారు సెలవిచ్చారు.

الْحَمْدُ لِلَّهِ الَّذِي عَافَانِي مِمَّا ابْتَلَاكَ بِهِ وَفَضَّلَنِي عَلَى كَثِيرٍ مِمَّنْ خَلَقَ تَفْضِيلاً

“అల్’హందు లిల్లాహిల్లజీ  ఆఫానీ మిమ్మబ్తిలాక బిహీ, వ ఫజ్జలనీ ఆలా కసీరిన్ మిమ్మన్ ఖలఖ తఫ్ జీలా”.

“ఏ విపత్తులో అయితే నీవు గురై పరీక్ష ఎదుర్కుంటున్నావో దాని నుండి నన్ను కాపాడిన అల్లాహ్’కే సర్వ స్తుతులు, కృతజ్ఞతల. ఆయన సృష్టించిన ఎన్నో వాటిపై  నాకు ఆయన ప్రాధాన్యతను ఇచ్చాడు.

(ఈ వేడుకోలుతో)ఆ విపత్తు అతని దరిచేరదు”.

(సహీహ్ అల్ జామే-6248)

6. అనస్ బిన్ మాలిక్ (ర) వారి ఉల్లేఖనం : ప్రవక్త (స) వారు ఈ దుఆ చేసేవారు:

اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْبَرَصِ وَالْجُنُونِ وَالْجُذَامِ وَمِنْ سَيِّئِ الأَسْقَامِ

"అల్లాహుమ్మ ఇన్నీ అవూజుబిక మినల్ బరసి, వల్ జునూని, వల్ జుజామీ, వ మిన్ సయ్యియిల్ అస్ఖామి".

"ఓ అల్లాహ్! తెల్లమచ్చల రోగం నుండి, పిచ్చితనం నుండి, కుష్టు వ్యాధి నుండి, ఇతర హీనమైన రోగాల నుండి నేను నీ శరణు వేడుకుంటున్నాను".

(సహీహ్ అల్ జామే -1281)

7. అనస్ బిన్ మాలిక్ (ర) వారి ఉల్లేఖనం : "ప్రవక్త (స) వారు ఈ దుఆ చేస్తూ ఉండేవారు :

اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ زَوَالِ نِعْمَتِكَ وَتَحَوُّلِ عَافِيَتِكَ وَفُجَاءَةِ نِقْمَتِكَ وَجَمِيعِ سَخَطِكَ

“అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ జవాలి నేమతిక వ తహవ్వులి ఆఫియతిక వ ఫుజాఅతి నిఖ్మతిక వ జమీయి సఖతిక"

“ ఓ మా ప్రభువా నీ అనుగ్రహాలు నా నుండి దూరం అయిపోవడం నుండి, నీ రక్షణ నా నుండి దూరం అయిపోవడం నుండి, నీ ఆకస్మిక ఆగ్రహం నుండి నేను నీ శరణు కోరుకుంటున్నాను”.

సహీహ్ అల్ జామే (1281)

8. అబూ హురైరా (ర) వారి ఉల్లేఖనం : ప్రవక్త (స) వారు ఇలా బోధించారు : “దాసుడు చేసే దుఆలలో ఈ దుఆకు మించినది లేదు”

اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْمُعَافَاةَ فِي الدُّنْيَا وَالآخِرَةِ

“అల్లా హుమ్మ ఇన్నీ అస్అలుక అల్ ముఆఫాత ఫిద్దునియా వాల్ఆఖిరా”.



“ఓ అల్లాహ్ నీతో నేను ఇహపర లోకాల శ్రేయస్సును కోరుకుంటున్నాను”

(సహీ బుఖారీ : 5703)

9. ప్రవక్త (స) వారు ఇలా సెలవిచ్చారు : “చేప కడుపులో చిక్కుకున్నప్పుడు చేపవాడు(యూనుస్(అ)) అల్లాహ్ తో ఇలా వేడుకున్నారు” :

لَا إِلَهَ إِلاَّ أَنْتَ سُبْحَانَكَ إِنِّي كُنْتُ مِنَ الظَّالِمِينَ

“లా ఇలాహ ఇల్లా అంత సుబ్హానక ఇన్నీ కుంతు మినజ్జాలిమీన్”.

“నీవు తప్ప ఆరాధనకు ఎవ్వడూ అర్హుడు లేడు, నీవు పరిశుద్ధుడవు, నిశ్చయంగా నేనే దుర్మార్గుడను”

ఏ విషయంలోనైనా సరే ఒక విశ్వాసి ఈ దుఆతో వేడుకుంటే, అతని వేడుకోలును అల్లాహ్ తప్పకుండా ఆలకిస్తాడు.

(సహీహ్ అల్ తర్గీబ్ – 1644)

ఇబ్నె ఖయ్యిం రహిమహుల్లాహ్ వారు ఇలా సెలవిస్తున్నారు : ఎంత పెద్ద కష్టమైనా తౌహీద్ (సర్వసృష్టి కర్త అయిన అల్లాహ్'ను మాత్రమే ఆరాధించడం, వేడుకోవడం ) ద్వారా దూరమయిపోతుంది, అందువల్లనే కష్టాలకు చెందిన దుఆలన్నీ తౌహీద్'తోనే కూడుకుని ఉంటాయి, కష్టాల్లో ఉన్నప్పుడు ఆ చేపవాడు చేసిన దుఆ చేస్తే కష్టాలు తప్పకుండా దూరమవుతాయి.

10 . మహనీయ ప్రవక్త (స) వారు ఇలా బోధించారు :

اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ جَهْدِ الْبَلَاءِ، وَدَرَكِ الشَّقَاءِ، وَسُوءِ الْقَضَاءِ، وَشَمَاتَةِ الأَعْدَاءِ

“అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మిన్ జహ్'దిల్ బలాయి వ దరకిషకాయి వ సూయిల్ ఖజాయి వ షమాతతిల్ ఆదాయి”.

“విపత్తు యొక్క తీవ్రత నుండి, వినాశనం నుండి, శత్రువు యొక్క ద్వేషపూరిత సంతోషం నుండి మీరు అల్లాహ్'తో శరణు వేడుకోండి”.

(సహీ బుఖారీ – 6616)

11. అబ్దుల్ రహ్మాన్ బిన్ అబీ బక్రత వారి ఉల్లేఖనం : ఆయన ఒకసారి తన తండ్రితో ఇలా ఉన్నారు : మీరు ప్రతి రోజూ ఉదయం మరియు సాయంత్రం ఈ దుఆ మూడు సార్లు చదవడం నేను చూస్తున్నాను.

اللَّهُمَّ عَافِنِي فِي بَدَنِي، اللَّهُمَّ عَافِنِي فِي سَمْعِي، اللَّهُمَّ عَافِنِي فِي بَصَرِي، لاَ إِلَهَ إِلاَّ أَنْتَ
اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْكُفْرِ وَالْفَقْرِ، اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ، لاَ إِلَهَ إِلاَّ أَنْتَ

“అల్లాహుమ్మ ఆఫినీ ఫీ బదనీ, అల్లాహుమ్మ ఆఫినీ ఫీ సమ్ఈ, అల్లాహుమ్మ ఆఫినీ ఫీ బసరీ, లాఇలాహ ఇల్లా అంత, అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మినల్ కుఫ్రి వల్ ఫక్రి, వ అఊజు బిక మిన్ అజాబిల్ ఖబ్రి, లాఇలాహ ఇల్లా అంత”.

“ఓ అల్లాహ్! నా శరీరంలో నాకు స్వస్థత ప్రసాదించు, ఓ అల్లాహ్! నా చెవి,వినికిడిలో స్వస్తత ప్రసాదించు, ఓ అల్లాహ్! నా కండ్లు,దృష్టిలో స్వస్థత ప్రసాదించు, నీవు తప్ప సత్య ఆరాధ్యుడు ఎవ్వడూ లేదు. ఓ అల్లాహ్! సత్యతిరస్కారం మరియు బీదరికం నుండి నీ యొక్క శరణుకోరుతున్నాను, ఓ అల్లాహ్! సమాధి శిక్ష నుండి నీ యొక్క శరణుకోరుతున్నాను. నీవు తప్ప సత్య ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు”.

దానికి సమాధానంగా వారి తండ్రి ఇలా సెలవిచ్చారు : ఇలా ఈ దుఆను ప్రవక్త (స) వారు చదవడం నేను చూశాను, ఆయన (స) సున్నతుపై అమలు చేయడం అంటే నాకు ఎంతో మక్కువ.

(సహీ అబూ దావూద్ 5090)

12. అబ్దుల్లా బిన్ ఉమర్ (ర) వారి ఉల్లేఖనం : ప్రవక్త (స) వారు ప్రతి ఉదయం మరియు సాయంత్రం ఈ దుఆ లు తప్పక చదువుతూ ఉండేవారు:

اَللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْعَافِيَةَ فِي دِينِي, وَدُنْيَايَ, وَأَهْلِي, وَمَالِي,
اَللَّهُمَّ اسْتُرْ عَوْرَاتِي, وَآمِنْ رَوْعَاتِي, وَاحْفَظْنِي مِنْ بَيْنِ يَدَيَّ,
وَمِنْ خَلْفِي, وَعَنْ يَمِينِي, وَعَنْ شِمَالِي, وَمِنْ فَوْقِي, وَأَعُوذُ
بِعَظَمَتِكَ أَنْ أُغْتَالَ مِنْ تَحْتِي.

" అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ ఆఫియత ఫిద్దున్యా వల్ ఆఖిరహ్, అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక అఫ్వ వల్ ఆఫియత ఫీ దీనీ వ దున్యాయ వ అహ్లీ వ మాలీ, అల్లాహుమ్మస్తుర్ ఔరాతీ వ ఆమిన్ రౌఆతీ, అల్లాహుమ్మహ్ ఫజ్ నీ మిన్ బైని యదయ్య వ మిన్ ఖల్ఫీ వ అన్ యమీనీ వ అన్ షిమాలీ వ మిన్ ఫౌఖీ. వ అవూజు బి అజమతిక అన్ ఉఘ్తాల మిన్ తహ్తీ"

"ఓ అల్లాహ్! నేను ఇహపరాల్లో నీ నుండి క్షేమ కుశలతను కోరుకుంటు న్నాను. ఓ అల్లాహ్! నేను నీ నుండి నా ప్రాపంచిక వ్యవహారాలలో, నా ధర్మంలో, నా పరివారంలో, నా ధనంలో క్షమను, శ్రేయో సాఫల్యాలను అర్థిస్తున్నాను. ఓ అల్లాహ్! నా రహస్య తప్పిదాలను కప్పి ఉంచు. నా భయాలను తొలగించు. ఓ అల్లాహ్! నా ముందు నుండి, నా వెనుక నుండి, నా కుడి నుండి, నా

ఎడమ వైపు నుండి, నా పై నుండి నన్ను రక్షించు. ఓ అల్లాహ్! నీ ఘనత గౌరవాల ఆధారంగా అడుగుతున్నాను, నేను నా క్రింది వైపు నుండి మోసపూరిత దాడికి గురవ్వడం నుండి నన్ను కాపాడు".

(సహీహ్ అల్ కలిమత్తయ్యిబ్ – 27)

13 "ఎవరైతే ఉదయపు నమాజు (ఫజర్) చదువుతాడో అతడు అల్లాహ్ యొక్క రక్షణలో ఉంటాడు".

عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ " مَنْ صَلَّى الصُّبْحَ فَهُوَ فِي ذِمَّةِ اللَّهِ .

నవవీ రహిమాహుల్లాహ్ ఇలా సెలవిస్తున్నారు : ఇక్కడ 'జిమ్మా' అనగా హామీ, మద్దతు మరియు రక్షణ అనే అర్థం వస్తుంది అని చెప్పబడింది.

(షర్'హు ముస్లిం - 5/158)

14. ప్రవక్త (స) వారు ఇలా సెలవిచ్చారు: "ఎవరైతే రాత్రిపూట సూరా బఖరా లోని చివరి రెండు ఆయతులు చదువుతాడో అతడికి ఈ రెండూ సరిపోతాయి".

عن النبيِ صلى الله عليه وسلم قال : " منْ قَرَأَ بالآيتَيْنِ مِنْ آخِرِ سُورةِ البقَرةِ فِي لَيْلَةٍ كَفَتَاهُ " (متفق عليه).

నవవీ రహిమాహుల్లాహ్ ఇలా సెలవిచ్చారు : దీని అర్థం తహజ్జుద్ నమాజులో చదవడానికి సరిపోతాయి అని చెప్పబడింది, షైతాను నుండి రక్షించుకోవడానికి (సరిపోతాయి)అని చెప్పబడింది, కష్టాల నుండి కాపాడుకోవడానికి అని కూడా చెప్పబడింది. అయితే వీటన్నిటికీ వర్తించవచ్చు.

(షర్'హున్నవవి అలా ముస్లిం)

15. అబూ హురైరా (స) వారి ఉల్లేఖనం : ఆయనకు షైతాను ఇలా చెప్పాడు : నువ్వు నిద్రకు ఉపక్రమించినపుడు ఆయతల్'కుర్సీ ని  మొదటి నుండీ చివరి వరకూ చదువు, దీని ద్వారా అల్లా తరపున నిరంతరంగా నీ వద్ద ఒక రక్షకుడు ఉంటాడు, దానితో ఉదయం వరకూ షైతాను నీ  దరిచేరడు. ప్రవక్త (స) వారి అనుచరులు ప్రతి మంచినీ వెంటనే అందిపుచ్చుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేవారు.

(ఈ జరిగిన) దానిపై ప్రవక్త (స) వారు ఇలా అన్నారు :

“అతడు (షైతాను) నీకేదైతే చెప్పాడో అది సత్యమే, కానీ యదార్థానికి అతడు పెద్ద అబద్ధాలకోరు”.

اللهُ لاَ إِلَـهَ إِلاَّ هُوَ الْحَيُّ الْقَيُّومُ

ఆయతుల్ కుర్సీ : "అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూము లా తాఖుజుహూ సినతువ్ వ్వలా నౌమ్  ల్లహూ మా ఫిస్సమావాతి వమా ఫిల్ అర్’జి , మన్ జల్లజీ యష్ ఫఉ ఇన్ దహూ ఇల్లా బి ఇజ్నిహీ యాలము  మా బైన ఐదీహిమ్ వమా ఖల్ ఫహుం వలా యుహీతూన బిషయ్యిమ్మిన్ ఇల్మిహీ ఇల్లా బి మాషా అ వసిఅ కుర్ సియ్యుహు స్సమావతి వల్అర్జ వలా  య ఊదుహూ హిఫ్’జుహుమా వహువల్ అలియ్యుల్ అజీం (ఖుర్ ఆన్ 2:255).

(సహీహ్ అల్ రార్గీబ్ – 610)

16. ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఇలా సెలవిచ్చారు :

“అవతరించిన విపత్తు, అవతరించని విపత్తు ఈ రెండింటికీ దుఆ ప్రయోజనం చేకూరుస్తుంది, విపత్తు అవతరించినప్పుడు దుఆ(వేడుకోలు) ఆ విపత్తుతో





కలుస్తుంది, ఇక ఆతరువాత ఇద్దరూ ప్రళయదినం సంబవించెంతవరకూ పోట్లాడుకుంటూనే ఉంటారు”.

عن النبي صلى الله عليه وسلم قال الدُّعَاء يَنْفَعُ مِمَّا نَزَلَ وَمِمَّا لَمْ يَنْزِلْ وإنَّ البلاء لينزِل فيتلقَّاه الدُّعاءُ، فيعتلجان إلى يوم القيامة

(హసన్, సహీహ్ అల్ జామే - 7739)

17. మహనీయ ప్రవక్త (స) వారు ఇలా సెలవిచ్చారు:

قَالَ رَسُولِ اللَّهِ صلى الله عليه وسلم عَلَيْكُمْ بِقِيَامِ اللَّيْلِ فَإِنَّهُ دَأْبُ الصَّالِحِينَ قَبْلَكُمْ وَهُوَ قُرْبَةٌ إِلَى رَبِّكُمْ وَمَكْفَرَةٌ لِلسَّيِّئَاتِ وَمَنْهَاةٌ لِلإِثْمِ و مطردةٌ للداءِ عنِ الجسدِ

“మీరు రాత్రిపూట నమాజు (తహజ్జుద్) తప్పకుండా చదువుతూ ఉండండి, మీకు మునుపు గడిచిన సజ్జనులందరూ దీనిపై చాలా గట్టిగా అమలు చేసేవారు, ఇది అల్లాహ్ వైపు మీ సామీప్యాన్ని పెంచుతుంది, చెడు కార్యాలనుండి దూరంగా ఉంచుతుంది, పాపాలకు ప్రాయశ్చిత్తంగా ఉంటుంది,

మరియు ఇది శరీరాన్ని రోగాలకు దూరంగా ఉంచుతుంది”.

(సహీహ్ అల్ జామే- 4079)

18. ప్రవక్త (స) వారు ఇలా సెలవిచ్చారు :

صنائع المعروف تقي مصارع السُّوء و الآفات و الهلكات، وأهل المعروف في الدُّنيا هم أهل المعروف في الآخرة

“సత్కార్యాలనేవీ  చెడు నుండి, విపత్తుల నుండి, వినాశనాల నుండి కాపాడుతాయి, ఇహలోకములో మంచి చేసినవారు మాత్రమే పరలోకములో మంచిగా ఉంటారు”.

(జామే అల్ సహీహ్ – 3795)

19. మహా ప్రవక్త (స) వారు ఇలా బోధించారు :

غَطُّوا الإِنَاءَ وَأَوْكُوا السِّقَاءَ فَإِنَّ فِي السَّنَةِ لَيْلَةً يَنْزِلُ فِيهَا وَبَاءٌ لاَ يَمُرُّ بِإِنَاءٍ لَيْسَ عَلَيْهِ غِطَاءٌ أَوْ سِقَاءٍ لَيْسَ عَلَيْهِ وِكَاءٌ إِلاَّ نَزَلَ فِيهِ مِنْ ذَلِكَ الْوَبَاءِ

“పాత్రలపై  మూత వేసి ఉంచండి, నీటికుండలను కప్పి ఉంచండి, ఎందుకంటే సంవత్సరంలోని ఒక

రాత్రిలో అంటువ్యాధి అవతరిస్తుంది, మూతవేసి ఉంచని పాత్రలగుండా, మూసి ఉంచని నీటి కుండల గుండా అది పయనించేటప్పుడు తప్పకుండా వాటిల్లో అది దిగిపోతుంది”.

(సహీహ్ ముస్లిం – 2014)

20. అబ్దుల్ రహ్మాన్ బిన్ ఔఫ్ రజియాల్లాహు అన్ హు వారి ఉల్లేఖనం : ఒకసారి ఉమర్ బిన్ ఖత్తాబ్ (ర) వారు షామ్ (సిరియా) దేశానికి వెళ్లడానికి బయలు దేరారు, వారు సరగ్ అనే ప్రాంతానికి చేరినపుడు షామ్ దేశంలో అంటువ్యాధి ప్రభలి ఉందనే సమాచారం అందింది, అప్పుడు అబ్దుల్ రహ్మాన్ బిన్ ఔఫ్ (ర) వారు ప్రవక్త (స) వారి ఒక హదీసును ఆయనకు తెలియజేశారు. “ఒక ప్రాంతంలో అంటువ్యాధి ప్రభలి ఉందని మీకు తెలిసినపుడు మీరు ఆ ప్రాంతం వైపు వెళ్ళకండి, ఒకవేళ మీరున్న ప్రాంతములో అంటువ్యాధి ప్రభలితే ఆ ప్రాంతం నుండి  పారిపోయి బయటకి వెళ్ళకండి”.

عن عَبْدُ الرَّحْمَنِ بْنُ عَوْفٍ أَنَّ عُمَرَ بْنَ الْخَطَّابِ، خَرَجَ إِلَى الشَّامِ فَلَمَّا جَاءَ
سَرْغَ بَلَغَهُ أَنَّ الْوَبَأَ قَدْ وَقَعَ بِالشَّامِ فَأَخْبَرَهُ عَبْدُ الرَّحْمَنِ بْنُ عَوْفٍ أَنَّ رَسُولَ

**اللَّهِ صلى الله عليه وسلم قَالَ " إِذَا سَمِعْتُمْ بِهِ بِأَرْضٍ فَلاَ تَقْدَمُوا عَلَيْهِ وَإِذَا وَقَعَ بِأَرْضٍ وَأَنْتُمْ بِهَا فَلاَ تَخْرُجُوا فِرَارًا مِنْهُ " . فَرَجَعَ عُمَرُ بْنُ الْخَطَّابِ مِنْ سَرْغَ. (متفق عليه)**

**(సహీహ్ అల్ బుఖారీ – 6973)**

جمعية الدعوة والإرشاد وتوعية الجاليات بالربوة

هاتف: ٠١١٤٤٥٤٩٠٠ - للتواصل : ٠٥٦٩٣٧٤٩٨٦

OFFICERABWAH